

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 24 | జూన్ | 2025 | పేజీలు : 20



# త్వరలో ఆత్మ కమిటీలు

- నియోజకవర్గానికి ఒకటి చొప్పున కమిటీ ఏర్పాటు
- ఒక్కో కమిటీలో 30 మందికి చోటు
- కమిటీలో 25 మంది రైతులతో పాటు ఐదుగురు అధికారులు
- నియోజకవర్గాలు పూర్తయ్యాక జిల్లా స్థాయిలో కమిటీలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 23, మేజర్ న్యూస్, రాష్ట్ర ప్రభుత్వం రైతు ల సంక్షేమం కోసం వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆత్మ కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ రంగంలో ఉత్సాహవంతులైన రైతులు, అనుభవ జ్ఞులకు కమిటీలో చోటు కల్పించ నున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మహిళా రైతులకు ఈ కమిటీ ల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న ఆత్మ కమిటీ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరువాత రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించేందుకు కమిటీలు పని చేయను న్నాయి. సీజన్ ప్రారంభం నాటి నుండి పంట దిగుబడి చేతికొచ్చి మార్కెటింగ్ అయ్యే వరకు కమిటీలు సహకరిస్తాయి మిగతా 2లో..

## ట్రాక్టర్ బోల్తా పడి
# రైతు మృతి

- దుక్కి దున్నేందుకు వెళ్తుండగా ప్రమాదం
- లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో విషాదం



2 లో

## ప్రభుత్వ పాఠశాలల్లో
# అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- విద్యార్థుల సంఖ్య పెంచేలా అందరూ కృషి చేయాలి
- పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురండి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఘనంగా కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం ప్రతిభ పురస్కారాల ప్రధానం
- పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

2 లో



# ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం




గణపురం,రూరల్ జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థుల సంఖ్య పెంచేలా అందరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కట్కూరి శ్రీనివాస్, రాధిక దంపతుల కుమార్తె అశ్విని జ్ఞాపకార్థం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సౌజన్యంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలను నగదు బహుమతులను అందజేశారు. మొదట జ్యోతి ప్రజలను చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిరాధారణకు గురయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అశ్విని జ్ఞాపకార్థం కట్కూరి శ్రీనివాస్ రాధిక దంపతులు బహుమతులు ప్రధానం చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కృష్ణయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజ మౌళి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దూడపాక శంకర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మోట పోతుల శివ శంకర్ గౌడ్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, మార్త వెంకటరమణయ్య, కాంపాటి కృష్ణమూర్తి, నరహరి, తదితరులు పాల్గొన్నారు.





## త్వరలో ఆత్మ కమిటీలు



మొదటి పేజీ తరువాయి..

వ్యవసాయ రంగంతో పాటు రైతుల ఆర్థికా భివృద్ధి సాధించేందుకు ఈ కమిటీ ప్రణాళికలు రూపొందిస్తుంది. మార్కెటింగ్ , సాంకేతికాభివృద్ధి , ఉత్పత్తులను పెంచడం , వ్యవసాయ ఉత్పత్తులకు మరింత ఊతమిచ్చేలా కృషి చేస్తాయి. వీటి ద్వారా రైతులను బలోపేతం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతాయి.

### 25 మంది రైతులతో....

ఆత్మ కమిటీలో మొత్తం 30 మంది సభ్యులు ఉంటారు. 25 మంది రైతులు ,ఐదుగురు అధికారులకు ఇందులో చోటు కల్పిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మహిళా రైతులకు ఈ కమిటీలో ప్రాధాన్యం కల్పిస్తారు. ఆత్మ కమిటీలో వ్యవసాయ అధికారులతో పాటు పశు సంవర్ధక, ఉద్యాన, హార్టి కల్చర్ , సెరి కల్చర్ , శాస్త్రవేత్తలు కమిటీ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో ఆత్మ కార్యాలయం ద్వారా వ్యవసాయ సంబంధిత సాంకేతిక కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

### నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున....

నియోజకవర్గానికి ఒకటి చొప్పున కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ప్రతి కమిటీలో 30 మంది సభ్యులు ఉండగా అందులో 25 మంది రైతులే ఉంటుండడంతో ఎలాంటి ఇబ్బం దులు వచ్చినా పరిష్కరించేందుకు వీలుంటుంది. ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున కమిటీల ఏర్పాటుకు కసరత్తు జరుగుతుంది. నియోజకవర్గాల్లో త్వరలో కమిటీ లు ఏర్పడనున్నాయి. వ్యవసాయ రంగంలో ఉత్సాహవంతులైన రైతులు, అనుభవజ్ఞులకు చోటు కల్పించనున్నారు. ఇది పూర్త య్యాక జిల్లా స్థాయిలో రైతు సలహా కమిటీన ఏర్పాటు చేయనున్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి


### దుక్కి దున్నేందుకు వెళ్తుండగా ప్రమాదం

### లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో విషాదం

గణపురం రూరల్ జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి రైతు వొద్దుల రాంరెడ్డి (46) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం సోమవారం ఉదయం రాంరెడ్డి తన పంట పొలంలో నారు మడి దున్నేందుకు తన ట్రాక్టర్ తీసుకొని బయలుదేరుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది ట్రాక్టర్ తలకిందులు కావడంతో ట్రాక్టర్ కింది భాగంలో రాంరెడ్డి ఇరుక్కుపోయి మృతి చెందాడు. క్రేన్ సహాయంతో ట్రాక్టర్ ను పైకి లేపి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడు రాంరెడ్డికి భార్య జ్యోతి కూతురు కుమారుడు ఉన్నారు. రాంరెడ్డి మృతితో లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.









## శ్యాం ప్రసాద్ ఆశయాలను కొనసాగిస్తాం

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు - చొక్కం శ్రీనివాస్

గీసుగొండ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): ''ఏక్ దేశ్ మే దో నిశాన్,దో విధాన్,దో ప్రధాన్ నహి ఛలేంగే...'' అనే నినాదంతో జమ్మూ కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దు కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగశీలి,జాతీయవాది, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు చొక్కం శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శ్యాం ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యావరణంలో భాగంగా మొక్కలు నాటారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు కొంగర రవి,సల్లా రాజు,మండల ఉపాధ్యక్షురాలు కత్తి హేమలత, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువల అఖిల్,బూర్గుల యుగేందర్,కత్తి వెంకన్న,గట్ల భిక్షపతి,ఎంబడి రాజశేఖర్,కోట్ర తిరుపతి, సీనియర్ నాయకులు డోలే స్వామి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డిసిసిబి మహాజనసభ

హనుమకొండ, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: నేడు(మంగళవారం) వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహా జనసభ ఉదయము 11 గంటలకు నక్కలగుట్ట లోని డీసీసీబి బ్యాంకు ప్రధాన కార్యాలయంలోని మూడవ అంతస్థులో గల ఆడిటోరియం లో డిసిసిబి అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా డీసీసీబి సీఈఓ వజీర్ సుల్తాన్ తెలిపారు. మహాజనసభ లో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణాల పంపిణీ, వ్యవసాయ రుణాలు,విద్య రుణాలు మరియు వసూళ్లు వివిధ రకాల పథకాలపై చర్చిస్తామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో పాటు, సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలతో పాటు వివిధ శాఖల జిల్లాల అధికారులు తప్పకుండా పాల్గొనాలని సీఈఓ తెలిపారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

### గీసుగొండ ఎస్.ఐ - కె.కుమార్




గీసుగొండ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారు తుందని,వాటికి దూరంగా ఉండాలని గీసుగొండ ఎస్.ఐ కె.కుమార్ అన్నారు. సోమవారం మచ్చాపూర్ లోని ప్రగతి హై స్కూల్ లో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ డ్రగ్స్,మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిస కావొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోదని సూచించారు.విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తేవాలని సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య పట్ల


# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్




నెల్లికుదురు జూన్ 23మేజర్ న్యూస్(సూర్య): పూర్వ ప్రాథమికవిద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,తెలంగాణలోని ప్రతి జిల్లాకు పది ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం12 జిల్లాలకు మాత్రమేఏ ర్పాటు చేయడంలో పూర్వ ప్రాథమిక విద్యపై ఉన్న కపట ప్రేమనుకళ్లకు కట్టినట్టు చూపిస్తోందని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నరసింహుల గూడెం గ్రామఎంపీ యుపిఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులుఎడెల్లి యాకయ్య అధ్యక్షతనజరిగిన సబ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగాటి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ హాజరైజిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ తో కలసి మాట్లాడుతూమహబూబాబాద్ జిల్లాలో 42 శాతానికి పైగాగిరిజనులు ఉన్నటువంటి ప్రాంతంలో ఒక్కపూర్వ ప్రాథమిక పాఠశాలకు అనుమతి ఇవ్వకపోవడం ప్రభుత్వ కపట ప్రేమకనబడుతోందని అన్నారు.పత్రికల కథనాల ప్రకారం యూకేజీ నుండిపూర్వ ప్రాథమిక విద్యనువెళ్లడానికి ప్రాథమిక పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ నుండిప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు.ఆర్థిక సంఘం2025 సూచనల మేరకు పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కార్మికుల కుటుంబాలకు పిఆర్సి వర్తింప చేయకపోవడం,పెన్షనర్ల కుటుంబాలకు డిఏ,పిఆర్సీలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.తెలంగాణ పబ్లిక్ పాఠశాలను తెలంగాణ ఫౌండేషన్ పాఠశాలల ఏర్పాటు స్థానంలోఉన్న పాఠశాలలను అభివృద్ధి పరచాలని,పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్నికోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీక న్వీనర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, కమిటీ సభ్యులు శ్రీరామ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి






### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావుపేట, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య : నెలాఖరులోగా రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, అది స్థానిక సంస్థలైన కావచ్చు మున్సిపల్ అయిన కావోచ్చని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మరాయని పహాడ్ గ్రామంలో స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నాయకులు అనుసరించే విధానాలపై సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి మెజార్టీ సీట్లు గెలుచుకునేలా ప్రాణానికి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థలు, జెడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈనెల ఆఖరి కల్లా ఏదైనా ఒక ఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చి జూలైలో ఎన్నికలు నిర్వహించేలా ప్రాణాళికలు చేసిందన్నారు. ఇప్పటినుంచి పార్టి శ్రేణులు గ్రామాలు, వార్డుల్లో పర్యటిస్తూ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కాంగ్రెస్, బిజెపిలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాలన్నారు. రేపటి నుంచి ప్రజల మధ్యలో ఉంటూ రిజర్వేషన్ ఏది వచ్చిన మెజార్టీ సీట్లు సాధించేలా ముందుకు సాగాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నామంటే చాలు కాంగ్రెస్ జిమ్మిక్కులు చేస్తుందన్నారు. రోజులు గుర్తుకురాని రైతులు ఇప్పుడు గుర్తు వచ్చి రైతు భరోసా వేశారన్నారు. వీరి కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు




## రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా నేడు ( మంగళవారం ) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం తెలిపారు . ఒక పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతీ రైతు వేదిక కి ఒక నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారిని నియమించి రైతు వేదికల వద్దకు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## డయేరియా పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




జనగామ అర్బన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: డయేరియా పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా క్యాంపెయిన్- 2025ను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ లాంఛనం గా ప్రారంభించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు చేపడుతున్న డయేరియా ప్రచారం విస్తృతంగా చేపట్టాలని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో, సబ్ సెంటర్లలో, పిహెచ్సి లలో, జిల్లా స్థాయిలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో 48 వేల బాలలు ఉన్నట్లు నివేదిక ఉందన్నారు. ఇంటింటికి సమాచారం వెళ్లాలని, ప్రతి 10 ఇండ్లకు ఆశ, ఏఎన్ఎం లతో కలిసి ఒక బృందం వెళ్లాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ త్రాగించాలని, జింక్ టాబ్లెట్లు వాడాలని తెలిపారు. నిర్లక్ష్యం తగదని తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ప్రతి ఇంట్లో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ ఉండే విధంగా పిల్లల తల్లిదండ్రులకు తెలియ చెప్పాలన్నారు. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ దరఖాస్తుల ఆహ్వాన

# కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ,పేద విద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వాన కరపత్రాన్ని సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సర ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో జూలై 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జులై 13న ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన





అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 నెలల పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరి పిలుపునిచ్చారు .కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, డి ఆర్ డి ఓ మీనా శ్రీనివాస్, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి బి నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు , తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్ , కనకన్న తదితరులు పాల్గొన్నారు.

# నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### కేయూసి దేశాయి పేట ఫిల్టర్ బెడ్ లలో ఆకస్మిక తనిఖీ

### రీసైక్లింగ్ హబ్ పనితీరు ను పరిశీలించిన కమిషనర్

వరంగల్ టౌన్, జూన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ తో పాటు దేశాయిపేట ప్రాంతంలో గల ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లో నీటి లభ్యత, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షల తీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. కోర్ సిటీ తో పాటు విలీన గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కమిషనర్ సూచనలు చేస్తూ నీటి సరఫరా లో ఏమైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. కే యూ సి ఫిల్టర్ బెడ్ సందర్శన క్రమంలో ఇట్టి ఆవరణ లో గల రీసైక్లింగ్ హబ్ (సెంట్రల్ హబ్) ను కమిషనర్ సందర్శించి



నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా ఉన్న 21 డిఆర్సిసి ల నుండి పొడి చెత్త యందు గల వివిధ రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులను వేరు చేసి ఎప్పటికపుడు ప్లాస్టిక్ వ్యర్థాలను కంపెనీ లకు పంపిస్తూ సెంట్రల్ హబ్ ను మరింత బలోపేతం చేయాలని, అదనంగా మరో రెండు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్యాకింగ్ చేసి కంపెనీలకు ఎగుమతి చేయాలని అన్నారు. ఐఈసి కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ 18 రకాల వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తులను ఒక దారం కు కట్టి ప్రదర్శిస్తూ అన్ని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్ వార్డు ఔట్ వార్డుకు సంబంధించిన రికారడ్స్ తో పాటు వేవింగ్ మిషన్ ను పరిశీలిం చారు. కార్యక్రమంలో సిఎంహెచ్ డా. రాజారెడ్డి, ఈ ఈలు శ్రీనివాస్, రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ,ఏ ఈ లు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్, అనిల్ ,వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ





ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 186 వినతులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## గ్రీవెన్స్ లో 56దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

ములుగు సూర్యప్రతినిధి, జూన్ 23 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జీలతో కలిసి 56మంది నుంచి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 56దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 23, గృహ నిర్మాణ శాఖ 15, ఉపాధి కల్పన 1, పెన్షన్ 2, ఇతర శాఖలకు సంబంధించినవి 15దరఖాస్తులను స్వీకరించారు. పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక యాత్ర ప్రదేశాల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నుండి విహారయాత్ర ప్యాకేజీ కోసం రూపొందించిన ప్రత్యేక యాత్ర పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆర్టీసీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ప్రత్యేక యాత్ర ప్రదేశాలు చూడాలనుకునే వారికి ఐదు రూట్ ల లో ప్రయాణించేందుకు ప్రత్యేక విహార యాత్రల కొరకు టూర్ ప్యాకేజీ అవకాశం కల్పించిందని తెలిపారు. రూట్-1 ద్వారా ఎక్స్ప్రెస్ బస్సు లో ఒక్క రోజులోనే శ్రీరంగాపురం, బీచుపల్లి, జోగులాంబ యాత్ర స్థలాలు సందర్శించవచ్చునని తెలిపారు. పెద్దలకు రూ.1100, పిల్లలకు రూ.600 గా చార్జి నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే రూట్ -2 ద్వారా డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణానికి గాను పర్ణశాల, భద్రాచలం, కిన్నెరసాని డ్యాం, మల్లూరు, బొగత జలపాతం, మేడారం సమ్మక్క సారాలమ్మ, రామప్ప, లక్నవరం వంటి వాటికి పెద్దలకు రూ.1300 పిల్లలకు రూ.700 చార్జి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రూట్ -3లో ఒక్కరోజులో ఎక్స్ప్రెస్ బస్సులో మల్లూరు, మేడారం, రామప్ప, గట్టమ్మ, భద్రకాళి టెంపుల్ ఉంటాయని పెద్దలకు రూ.700, పిల్లలకు రూ. 400 చార్జి ఉంటుందన్నారు. రూట్-4 లో డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణం ఉండగా మైసిగండి, దిండి, శ్రీశైలం యాత్రలకు పెద్దలకు రూ.1300 పిల్లలకు రూ.700 చార్జి నిర్ణయించినట్లు తెలిపారు. రూట్-5 డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణం తో విజయవాడ, అమరావతి, భీమవరం, ద్వారకాతిరుమల సందర్శించవచ్చునని



పెద్దలకు రూ.1700 పిల్లలకు రూ.900 చార్జి ఉంటుందన్నారు. ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునేవారు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ ఫోన్ నెంబర్లు 7382852923, 7382852818, 9948164847, 7981951562 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం హుస్సేన్, ఎస్ఎం సమ్మయ్య, సూపరింటెండెంట్ వై. యాదమణి రావు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయుడు శ్యామ్రప్రసాద్ ముఖర్జీ

గీసుగొండ జూన్ 23 (సూర్య): బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామ్రప్రసాద్ ముఖర్జీ నేటి తరానికి చెందిన రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయులని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు అన్నారు.సోమవారం 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మొక్కలు నాటారు.కార్యక్రమంలో బీజేవైఎం కార్యదర్శి ల్యాదల్ల రాజేష్, భూత్ అధ్యక్షులు బోసు రాజేష్,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ గణేష్,బామాండ్లపెల్లి విజయ్ పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి (జూన్ 23) సూర్య న్యూస్: ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ని పర్వతగిరి వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు

## కాటారంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి

# శ్రీను బాబుకు ఘన స్వాగతం

కాటారం, జూన్ 23, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమకమైన దుద్దిల్ల శ్రీనుబాబు మండల కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా మండల అధ్యక్షులు వేము నురి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు స్వాగతం పలికి సన్మానించి బాణాసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు.బస్వాపూర్ (టోల్ గేట్) నుంచి అంబేద్కర్ కూడలి వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. శ్రీపాదరావు, అంబేద్కర్ విగ్రహానికి శ్రీనుబాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేనున్నట్లు తెలిపారు. సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయడానికి వారితో పాటు మేము సైతం నడుస్తామని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి ఎలాంటి పదవి లేకుండా ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని,పదవిలేని సమయం లోనే శ్రీపాద ట్రస్టు ద్వారా ఈ నియోజకవర్గ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తున్నారని వివరించారు. మండల కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, తేప్పల ప్రభాకర్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జిల్లెల ఓదెల్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అజీజ్ ఖాన్, కామిడి వెంకటరెడ్డి,కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీశైలం, చీమల రాజు, కొట్టే శ్రీహరి, భూపెల్లి రాజు మాజీ సర్పంచులు, కోడి రవికుమార్, రఘువీర్, తెప్పల నరేష్ , ఎనగంటి తిరుపతి రెడ్డి, శివ సాయి కృష్ణారెడ్డి, బాపు యాదవ్, అయిత శకుంతల, సుజాత కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు







# రైతులకు సీజనల్ పంటలపై వచ్చే సబ్సిడీల పథకాలపై అవగాహన

వెంకటాపురంనూగూరు జూన్ 23 సూర్య మేజర్ న్యూస్ :ములుగు జిల్లా వెంకటాపురం మండలం కర్రవాని గుప్ప గ్రామంలో కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సీజనల్ పంటలు ప్రభుత్వా నుంచి రైతులకు వచ్చే సబ్సిడీలు పథకాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఈఓ శ్యామ్ పాల్గొన్నారు. శ్యామ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పంట నష్టపోయిన రైతులకు ఆర్థికంగా సాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని ప్రారంభించింది ఈ స్కీమ్ కోసం విపత్తు తెగుళ్ళు కరువు కారణంగా పంటలు దెబ్బతిన్నపుడు భీమా పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేస్తారు అని తెలియ చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు గురుంచి తెలియ చేయటం జరిగింది. మరియు సీజనల్ గా పండించే పంటల గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంతు యానిమేటర్స్ ఇందిరా, ఉషా, పద్మ, నరేష్, ప్రశాంత్ గ్రామస్థులు పాల్గొన్నారు








# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ నల్లబెల్లి మండల కేంద్రం లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులలతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిసి వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాస్టల్ లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టె ను తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు విద్యార్థులతో నేరుగా కలెక్టర్ మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామి రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్, హౌసింగ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 23 మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 64 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపాలని తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్

### బల్దియా లో ప్రజావాణి కార్యక్రమం

వరంగల్ టౌన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హితవు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులను , క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా విభాగాల అధికారులు పెండింగ్లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు రిపీట్ కాకూడదని అన్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో కొనసాగుతున్న చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం నిబంధనల మేరకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, రోడ్డు నిర్మాణానికి ముం దు తప్పకుండా మురుగు కాలువలు నిర్మించాలని సూచించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉద్యాన.వనాల్లో పచ్చదనం, లైటింగ్, ఆట వస్తువుల నిర్వహణ సక్రమంగా జరగాలని తెలిపారు. అవసరం మేరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ రామకృష్ణ, ఈఈలు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి



## జిల్లాలో మొక్కలు నాటే నిర్దేశిత లక్ష్యం చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సంబంధిత జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీఓలతో వన మహోత్సవం మొక్కలను సిద్ధం చేయడంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, మొక్కలు నాటే కార్యక్రమం పై చేస్తున్న ఏర్పాట్లను గురించి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా కుడా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవ నిర్దేశిత మొక్కల లక్ష్యాన్ని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 23 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదే విధంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చేయాల్సిన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా సామూహిక మరుగుదొడ్లు, సామూహిక వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇతర గృహాలకు అర్హులైన లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవోలకు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, సంబంధిత శాఖ అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలను తప్పని సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ) లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి విజ్ఞాపన లను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రీవెన్స్ లో 74 విజ్ఞప్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలన్నారు.భూ భారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను 100 శాతం పూర్తి



చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని, ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున,నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి పైన దృష్టి పెట్టాలని, ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నారు. గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత్ నాయక్, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డి.ఆర్.డి.ఓ.వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి,నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 121 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సాంకేతికంగా సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఐ పెండెన్సీ



లేకుండా చూడాలని, గ్రీవెన్స్ పోర్టల్ లో పెండింగ్స్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫైలింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పని సరి అని అన్నారు. వ్యవసాయ, ఆరోగ్య, విద్యా శాఖ మరియు తదితర శాఖలు శాఖపరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిర్ణీత గడువు లోగా పనులు చేయించాలని, పనులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసి లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం



చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖ విషయంలో టాయిలెట్లు, వాష్ రూమ్ లో ఏవైతే మరమత్తులు చేయవలసి ఉన్నట్లైతే ఆయా స్కూళ్లను పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పనులు పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న నీటి ట్యాంక్ లను క్లీనింగ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని మరియు ఆర్ సి ఓ లను ఆదేశించారు. కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కో.పరేటివ్ అధికారి నీరజ, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్, వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, హార్టికల్చర్ అధికారి అనసూయ, డిబిసిడివో పుష్పలత, జిల్లా విధ్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జెడ్ పిఎస్ఎస్ విద్యార్థులను ప్రోత్సహించిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి

**విద్యార్థులు ప్రోత్సహించి నగదు ఇవ్వడం వారి మనస్తత్వం గొప్పది సీఐ అనుముల శ్రీనివాస్**

**సేవ చేసిన పాఠశాలను గుర్తు పెట్టుకొని విద్యార్థులు ప్రోత్సహించడమే ఉపాధ్యాయురాలు వరలక్ష్మి గొప్పతనానికి కృతజ్ఞత ఎస్ఐ రాజ్ కుమార్**

ఏటూరునాగారం జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య: ఎటూర్ నాగారం మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ పాఠశాలలో 2025 ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 19 మందికి ఏటూరు నాగారం మండలం మొట్టమొదటి మహిళా టీచర్ జిల్లా పరిషత్ పూర్వ రిటైర్డ్ ఉపాధ్యాయులు వరలక్ష్మి బోధించిన పాఠశాలను గుర్తించి సోమవారం రోజున నగదు బహుమతిని అందించారు. 500 పైగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి వెయ్యి రూపాయలు చొప్పున 16 మందికి మొదటి స్థానంలోసాధించిన రామ హర్షిత్ 6000, ద్వితీయ స్థానం సాధించిన జాడి రాధిక 5000 తృతీయ స్థానం సాధించిన ఎండి జాస్మిన్ 4000 సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్.ఐ ఎన్ రాజకుమార్ జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ వి. సాంబశివరావు పూర్వ విద్యార్థి పెండ్యాల ప్రభాకర్ చేతుల మీదుగా







విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించినటువంటి ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు వరలక్ష్మి టీచర్ వ్యాయామానికి సంబంధించిన కిట్స్, బ్యాండ్, గతంలో టెన్త్ క్లాసు టాపర్స్ కి నగదు బహుమతి ని కూడా అందించి చేయూతనిచ్చి ప్రోత్సహించారని మళ్లీ ఇవ్వడం కూడా ఆమె గొప్పతనాన్ని నిదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సీఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ అయి ఆ పాఠశాలను విద్యార్థులు ప్రోత్సహించడం అనేది అరుదు అని వరలక్ష్మి ఉపాధ్యాయరాలు కు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని పిల్లలపై ఎంతో ప్రేమ ఉంటేనే ఇలా ప్రోత్సహిస్తారని ఆమె గొప్ప మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచిగా చదివి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పనిచేసిన పాఠశాలను మరువకుండా రిటైర్డ్ ఐ కూడా ఈ పాఠశాలలోని విద్యార్థులకు సేవ చేయడం అనేది వరలక్ష్మి లాంటి ఉపాధ్యాయురాలు ఎంతో గొప్ప మనస్తత్వమని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యాయులు సుమన్, శ్రవణ్,రాజన్న, నాగరాజు, సమ్మయ్య, మాధురి, జయశ్రీ, రమాదేవి సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## సిడిపిఓ ఈ పి ప్రేమలత

ఏటూరునాగారం. జూన్ 23. మేజర్ న్యూస్ సూర్య: సోమవారం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో 'మిషన్ పరివర్తన'లో భాగంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లోని ప్రత్యేక కార్యాచరణ ప్రకారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణం లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఏటూరునా గారం సీడీపీఓ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబశివరావు గారు మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాల వినియోగం అనేది మనిషిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఒక వ్యక్తి, ఒక కుటుంబం మాత్రమే కాకుండా యావత్ సమాజమే నాశనం అవుతుందని, కావున యువత చెడు వ్యసనాలకు లోను అయ్యి పెడదోవ పట్టకుండా క్రమ శిక్షణతో ఎదగాలి అని సూచించారు.అనంతరం డీసీపీవో జె. ఓంకార్ మాట్లాడుతూ డ్రగ్స్ అంటే ఏమిటి, వాటిలో రకాలు,





అవి వాడిన వారి ఆరోగ్యం పై చూపించే తీవ్రమైన ప్రభావాలు తదితర అంశాలను గూర్చి వివరించారు. అనంతరం డ్రగ్స్ నిషేధానికి యువత ముందుకు రావాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం సీడీపీఓ ప్రేమలత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మిషన్ పరివర్తన పథకం లో భాగంగా ప్రతీ సంవత్సరం 'నషా ముక్త్ భారత్ అభియాన్' ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ రోజు ప్రభుత్వ హై స్కూల్ లో మత్తు, మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పర్యావసానా లను గూర్చి విద్యార్థులకు వివరించడానికి ఈ ప్రత్యేక అవగాహనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన మనిషి విచక్షణ కోల్పోతాడు, బంధుత్వాలు మరిచి పోయి మృగంలా వ్యవహరించే ప్రమాదం ఉంటుందని చెప్పారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండేలా యువత సత్ప్రవర్తన, క్రమ శిక్షణాయుత జీవన శైలితో చెడు వ్యసనాలను దూరంగా ఉండవచ్చని సూచించారు.అనంతరం డ్రగ్స్ కి వ్యతిరేకంగా మత్తు, మాదక ద్రవ్యాలను వాడమని, వాటి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ . హరికృష్ణ, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ ఏ. నరేష్, సిహెచ్ఎల్ సూపర్వైజర్ వి.సుదర్శన్, భరోసా టీం సభ్యులు తిరుమల, స్వర్ణలత, చైతన్య, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ డి. అనూష, డిసిపియు సి.హెచ్.ఎల్ , సఖి ల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి మెమోరండం అందజేత

వెంకటాపురం నూగూరు జూన్ 23 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ కి మెమోరండం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీలో సెక్రటరీ లకు మెమొరండం ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారుల్ల ఎంపికలో అవకతవకలు జరిగిందని డాబా ఉన్న వాళ్లకి భూములు ఉన్నవాళ్లకి ఇల్లు కేటాయించడం జరిగిందని ఈ మధ్యకాలంలో కలెక్టర్ మాట ఇచ్చినట్టు అనర్హులకు ఇల్లు ఇచ్చినట్లయితే మా దృష్టికి తీసుకురండి గంట లోపల ఆ ఇల్లు తీసేసి అర్హులైన వాళ్లకి ఇల్లు కేటాయిస్తామని మాట ఇచ్చిన పరంగా మాట మీద కట్టుబడి ఉండి వెంకటాపురం మండలంలో 341 ఇళ్లల్లో సుమారు 200 హనఅర్హులకు కేటాయించినట్లు తెలియజేశారు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఇందిరమ్మ కమిటీల పేరున అనహరులకు కాంగ్రెస్ కార్యకర్తలను ఎంపిక చేశారు స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రి పరిశీలించి సూచించిన వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు కేటా





యించారని నిజమైన పూరి గుడిసెల్లో బరకాలు కట్టుకుని నివసిస్తున్నటు వంటి అర్హులకు ఇల్లు కేటాయించాలని సూచించారు లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఇచ్చేంతవరకు పోరాడుతూనే ఉంటామని ప్రభుత్వానికి గుర్తు చేశారు అట్లాగే వర్షాకాలం ప్రారంభమవుతుంది గనక వీధిలైట్లు లేవు గ్రామ పంచాయతీ బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయట్లేదు తక్షణమే అన్ని గ్రామ పంచాయతీలకు ఆదేశాల జారీ చేసి శానిటేషన్ పనులు పూర్తిచేయాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు, మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూర్ లక్ష్మీనారాయణ , ముడుంబా శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్ ,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి , శాంతమూర్తి యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, మాజీ వార్డు సభ్యుల కిరణ్, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, ఆదినారాయణ, ఏడుకొండలు, సాంబశివరావు, రాజేష్, మోహన్ రావు, మల్లికార్జున, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు రాలేదని రోడ్డుపై ధర్నా

చెన్నారావుపేట, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య : ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం తాను దరఖాస్తు చేసుకున్నానని జాబితాలో తన పేరు వచ్చిన ఇల్లు ఇవ్వడం లేదంటూ యువకుడు నడిరోడ్డుపై ధర్నా చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. చెన్నారావుపేట మండల పరిధిలోని చెరువు కొమ్ము తండాలో గ్రామ సభ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాకు చెందిన పేర్లను చదివి వినిపించారు. అర్హుల జాబితాలో తన పేరు ఉందని కావాలనే ఉద్దేశంతో గ్రామ ఇందిరమ్మ కమిటీ నాయకులు నాకు ఇల్లు ఇవ్వడం లేదంటూ బోడ సక్రు అనే యువకుడు ఆవేదనకు గురై సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ఇళ్ల జాబితాలో తన పేరు వచ్చేలా చూడాలంటూ నిరసన వ్యక్తం చేశాడు. వెంటనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనకు హామీ ఇస్తేనే నిరసన నుండి తప్పుకుంటానని తేల్చి చెప్పాడు. విషయం తెలుసుకున్న స్థానికులు తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తామని తెలిపినప్పటికీ సక్రు నిరసన ఉధృతం చేయడంతో ఉత్కంఠ వాతావరణం నెలకొంది, పెట్టిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి అదుపులోకి తీసుకున్నారు.

# చిరుతపల్లి ఆశ్రమ గరల్స్ హై స్కూల్ డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

### ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ఐపీఎస్

వెంకటాపురంనూగూరు జూన్ 23 సూర్య మేజర్ న్యూస్ : ప్రజల భద్రత మరియు భరోసా కొరకు గౌరవ ములుగు జిల్లా ఎస్పీ ప్రారంభించిన అభయ మిత్ర కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఏటూరు నాగారం ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయఏటూరు నాగారం ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయ, ఐపీఎస్ సోమవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిరుతపల్లి ఆశ్రమ గరల్స్ హై స్కూల్ లో




అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ ఏ ఎస్ పి ఆశ్రమ గరల్స్ హైస్కూల్ మరియు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ పిల్లలతో మాట్లాడుతూ ఎస్ ఏ వై ఎన్ ఓ డి ఆర్ యు జి ఎస్ డ్రగ్స్ అని తరిమికొడదాం యువతను కాపాడుకుందాం అనే మోటివ్ గురించి అవగాహన కల్పిస్తూ తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ విడుదల చేసిన మూడు వీడియోలను విద్యార్థిని విద్యార్థులకు ప్రొజెక్టర్ సహాయంతో చూపించి డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా ఏ ఎస్ పి విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్తు గురించి మార్గాన్ని నిర్దేశిస్తూ, పిల్లల వయస్సు నుండి యుక్త వయస్సు వచ్చేవరకు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఆ పరిణామ క్రమంలో ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, ముఖ్యంగా ప్రస్తుతం మహమ్మారిల ప్రవహిస్తున్న డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేసుకోరాదని, వాటికి అలవాటు పడినట్లయితే అవి జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయని, ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యపరంగా నష్టపోతారని తెలియజేయడం జరిగింది. పిల్లలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రగ్స్ ని అరికట్టే దిశగా బాధ్యతాయుతంగా ఉండాలని నిర్దేశించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని తెలియజేస్తూ పిల్లలకు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని అదేవిధంగా సమాజంలో చెడు వ్యసనాలకు బానిసనే యువతను మార్చే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. దీనితోపాటు ఏ ఎస్ పి పోక్సో చట్టం గురించి కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించినారు. తెలిసి తెలియని వయసులో చేసే తప్పుల వలన నిండు జీవితాన్ని నాశనం చేసుకోరాదని మరియు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. అదేథంగా ఇంటర్నేషనల్ డ్రగ్స్ వీక్లో భాగంగా చిరుతపల్లి




ఆశ్రమ పాఠశాల ఆవరణ లో 60 మొక్కలు నాటడం జరిగింది.చివరగా స్కూల్ యాజమాన్యంతో కూడా మాట్లాడుతూ పిల్లల పట్ల మరియు వారి ప్రవర్తన పట్ల నిత్యం అబ్జర్వేషన్ ఉంచాలని వారిని సన్మార్గంలో ముందుకు నడిపించాలని చెడువేషనాలకు లోనవ్వకుండా వారి యొక్క బంగారు భవిష్యత్తులో వారు సాధించాల్సిన వాటి గురించి నిత్యం గుర్తు చేస్తూ ముందుకు నడిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ ఆఫ్ పోలీస్ బండారి కుమార్, ఎస్.ఐ కె.తిరుపతిరావు, శిక్షణ ఎస్.ఐ జి. తిరుపతి, వెంకటాపురం మరియు వారి సిబ్బంది, మండల ఎంఏఓ . జి వి వి సత్యనారాయణ, ఆశ్రమ గరల్స్ హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ వై.బాబురావు మరియు వారి టీచర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.






# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

వద్దన్నపేట జూన్-23 (మేజర్ న్యూస్ సూర్య): వద్దన్నపేట పట్టణ పరిధిలోని తళ్లకుంట తండా సమీపంలోని ఎస్సారెస్పీ కెనల్ సంబంధించిన ప్రభుత్వ భూమిని ప్రవేట్ వ్యక్తులు కభ చేస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవా సోమవారం జిల్లా కలెక్ట ప్రాంగణంలోని ప్రజావాణిలో తండా వాసులు జిల్లా కలెక్టర్ సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణ పరిధిలోని బావానికుంట తండా, తళ్లకుంట తండా డిజియం 54 గల కాలువ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నం 480 హెచ్ ప్రక్కన (182) లో 17.01.2005లో ప్రభుత్వం ఎస్సారెస్సీ కాలువ తీసినారు. తేది. 01062025 రోజున ఉదయం భూక్య కిషన్ అను అతను జెసిబి రోజు హాయంతో చెట్లు రాళ్లు దౌర్జన్యంగా తొలగించి అక్రమంగా ప్రభుత్వం కాలువను తీసిన భూమిని కబ్జా చేసినారు. అటువైపు ఉన్న రైతులకు నీటి సరఫరాకు బ్బంది కలుగుతుంది. ఎందుకు ఇలా చేస్తున్నావు డిగిన తండా వాసులు అంగోతు సునీత శ్రీనివాస్లపై దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న భూక్య కిష్ప చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమి కబ్జా గ చాకుండా చర్యలు తీసుకోవాలని భూక్య సునీత క్రినివాస్లు జిల్లా కలెక్టర్ సత్య శారదను కోరారు.



# ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి.. నీ వైఖరిని మార్చుకో

### కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొల్లు నాగేంద్ర కుమార్



తాడ్వాయి జూన్ 23మేజర్ న్యూస్ సూర్య : గుండా రాజకీయాలు చేయాలని చూస్తే అంతు చూస్తాం నువ్వు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కను విమర్శించే అంతటి నైతిక విలువలు,ఆ స్థాయి నీకు లేవు అని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు బొల్లు నాగేంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భార్య,పిల్లలను అడ్డు పెట్టుకొని శవయాత్ర చేస్త అని ఏడ్చి గెలిచినవు.నీకు వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారు.గుండాయిజం, రౌడీయిజం చేస్తూ,బ్లాక్మెయిల్ చేసే నువ్వు కూడా మంత్రి సీతక్క గురించి మాట్లాడుతావా.సీతక్క ప్రజా నాయకురాలు,ప్రజా సంక్షేమం కోసం పని చేసే మహోన్నత వ్యక్తి,అలాంటి నాయకురాలిని కావాలని విమర్శించడం సిగ్గు చేటు నన్ను గెలిపించకపోతే చస్తా,నా శవయాత్ర చూస్తారు .అని హుజురాబాద్ ప్రజలను నమ్మించి, ఇప్పుడు దొరల కాళ్ళ కింద చెప్పు అయిన కౌశిక్ రెడ్డి.కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన నయవంచకుడివి ఇకనైనా బెదిరించడం, బ్లాక్మెయిల్ చేయడం,గుండయిజం చేయడం మానుకొని బుద్ధిగా ఓట్లు వేసిన హుజురాబాద్ ప్రజల సంక్షేమం కోసం పని చేయి,ప్రజా సమస్యలపై పోరాటం చేయి, అంతే కానీ బి.ఆర్.ఎస్.పార్టీ దొరల దగ్గర ఊడిగం చేయకు.నిన్ను గెలిపించిన ప్రజల గురించి, ప్రజా సమస్యల గురించి మాట్లాడు అంతే కానీ చిన్న దొర చేసిన అవినీతి, అక్రమాల గురించి కాదని హెచ్చరించారు. ఇకనైనా నీ తీరు మార్చుకో అని, రేవంత్ రెడ్డి గారిని, సీతక్క గారిని విమర్శించే స్థాయి నీది కాదని గుర్తుంచుకో,,కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సమానమే.తప్పు చేస్తే దాని పర్యావసానం రాజ్యాంగానికి లోబడే ఉంటుంది.అంతే కానీ, కేసీఆర్ దొర, కెసిఆర్ కొడుకు కేటీఆర్ చిన్న దొర అనే ముచ్చట్లు ప్రజా ప్రభుత్వంలో ఉండవు.రాజ్యాంగంలో అందరూ సమానమే అని గుర్తుంచుకో కౌశిక్ రెడ్డి నువ్వు అక్రమ కేసులు పెట్టీ స్థానికంగా ఉండే క్యారీ యజమానిని వేధించిన కేసు లో సుబేదారి పోలీసులు అరెస్ట్ చేయడం అందుకు నిదర్శనం అని అన్నారు.

## నేడు ఉపాధిహామీ సోషల్ అడిట్ మండల ప్రజా వేదిక

వర్ధన్నపేట జూన్-23 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జాతీయ ఉపాధిహామీ పథకం మండల ప్రజా వేదిక నిర్వహించబడునని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో చేపట్టిన పనులగాను గ్రామాలలో సోషల్ అడిట్ నిర్వహి గ్రామ సభలు ఏర్పాటు చేసి నివేదికలు సమర్పించడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కౌసర్ల దేవి అధ్యక్షతన మండలంలోని 18 గ్రామాల నివేదికలు సమీక్షించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని సమస్త ఉపాధిహామి పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అఫీసర్లు తనీఖి సిబ్బంది ప్రజా వేదికకు హాజరు కావాలని ఎంపిడివో వెంకటరమణ కోరారు.

# శ్రీ మహాత్మ హై స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్

రాయపర్తి జూన్23(మేజర్ న్యూస్ సూర్య): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న శ్రీ మహాత్మ హై స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విజయేందర్, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెలిశాల శ్యామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలోనీ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ మహాత్మ హైస్కూల్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు టైలు బెల్టులు అమ్ముతున్నారని తక్షణమే వాటిని సీజ్ చేయాలని వారు కోరారు. అదేవిధంగా పాఠశాల బస్సులను ఫిట్ నెస్ లేకుండా నడిపిస్తున్నారని తద్వారా విద్యార్థులు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయి అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవు అని దాని వలన విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి అన్నారు పాఠశాల నేమ్ బోర్డు ఒకరి మీద రిజిస్ట్రేషన్ అయి ఉంటే మరొకరియపై పాఠశాల నడిపిస్తూ మేమే యజమాన్యం అంటూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి శ్రీ మహాత్మ హై స్కూల్ పై చర్యలు తీసుకొని, యాజమాన్యంపై కేసు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాఠశాల ముందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్యాంప్రసాద్ ముకర్జీ వివర్ధంతి వేడుకలు



వర్ధన్నపేట జూన్ 23 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట మండల కేంద్రంలో, గ్రామాలు, డిసి తండాలలో బిజేపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి మండల పార్టీ అధ్యక్షురాలు కొండేటి అనిత, బిజేపి జిల్లా ఉపాధ్యాక్షుడు కొండేటి సత్యం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బిజేపి





రూపకర్త ప్రముఖ జాతీయవాది, విద్యవేత్త, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు రాయపురం కుమారస్వామి, పెద్దూరి రాజ్కుమార్, మల్లెపాక అనిల్ కుమార్, బొయిన పెల్లి దేవేందర్రావు, మైన రాము, తేజ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్



కమలాపూర్ జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య : క్షయ వ్యాధి లేని సమాజ నిర్మాణమే లక్ష్యమని, క్షయ వ్యాధి నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ కోరారు. సోమవారం కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

క్యాంపులో పాల్గొన్న గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామంలోని అనుమానిత టిబి లక్షణాలు కలిగి ఉన్న సుమారు 50 మంది నుండి తెమడ పరీక్షలు నిర్వహించి టిబి కి గురైన వారి కుటుంబ సభ్యులను ఎక్సరే పరీక్షల నిమిత్తం 102 వాహనం ద్వారా హనుమకొండ లోని టిబి హాస్పటల్ కి తరలించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపు లను మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని క్షయవ్యాధి నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు, కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలకు సహకరించి సకాలంలో మందులు వాడితే వ్యాధి తొందరలోనే నయం అవుతుందన్నారు. డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు కమలాపూర్ మండలంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 24 వ తేదీన గూడూరు,25 వ తేదీన కానిపర్తి, 26 వ తేదీన మాదన్నపేట, 27 వ తేదీన శనిగరం, 28 వ తేదీన గుండేడు, 30 వ తేదీన భీంపల్లి గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస,టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, ఎస్.టి.ఎల్.ఎస్ జనార్ధన్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి, ఐ.సి.టి.సి.ఎల్.టి విజయ, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు శన్ను, కవిత, సరళ, రమాదేవి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

### జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి



కాటారం, జూన్ 23, మేజర్ సూర్య న్యూస్: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పకృతి పరిరక్షణ కట్టుబడి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి మహేశ్వరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నాశముక్త కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా శాఖ పనిచేస్తుందని తెలిపారు. నాశముక్త భారత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. మత్తుకు వ్యతిరేకంగా సమాజంలో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పకృతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక, కేజీ బీవీ ప్రిన్సిపాల్ చల్ల సునీత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా ఇచ్చిన ఇంటి స్థలాలు లబ్ధిదారులకు అందించాలి



### తాహసిల్దార్ కు వినతి పత్రం

### మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి

తాడ్వాయి జూన్ 22మేజర్ న్యూస్ సూర్య : మండలంలో ని కాటాపూర్ లో గత రెండు సంవత్సరాల క్రితం 2023 సంవత్సరంలో ఒక్కొక్కరికి 75 గజాల ఇంటి స్థలాన్ని 108 లబ్ధిదారులకు మందికి అందజేశారని,వాటిని ఎవరి వారికి అందిస్తే వారు గుడిసెలేసుకుంటారని మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులతో కలిసి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికి 75 గజాలు చొప్పున 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారని,ఇప్పుడు అధికారులు ప్రభుత్వం దాన్ని తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు.అప్పుడు ఇంటి స్థలాలు ఇవ్వడంతో ఎంతో సంతోషించామని కొందరు ఎందుకు లేకున్నారని అధికారులు తిరిగి ఆ స్థలాలను ఎందుకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారో అని మండిపడ్డారు. ఎన్నోసార్లు తాహసిల్దార్,కలెక్టర్ల దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు.ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్న తాహసిల్దార్,కలెక్టర్ స్పందించి పేదల పంచి ఇచ్చిన స్థలాలను ఎవరి వారికి ఇస్తే ఇల్లు కట్టుకుంటారని ఆయన అన్నారు. లేదంటే లబ్ధిదారులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిడ్డి మోహన్ రావు, ఇంద్రారపు లాలయ్య, సాయిరీ లక్ష్మీ నరసయ్య,రంగు సత్యం,మేడిశెట్టి నరసింహయ్య, తడక సాయి,లబ్ధిదారులు లంజపెల్లి రాంబాబు, సత్యనారాయణ,రాజేశ్వరి, స్వాతి, నాగలక్ష్మి,శారద, బిక్షపతి, స్వప్న,రమా,అనసూయ,నిర్మల, రామా,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లు తనిఖీలు చేస్తే.....పాఠాలు చెప్పేది ఎవరు?

**ఉపాధ్యాయులకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించే ఉత్తర్వులు నిలిపివేయాలి**

**టి.పి.టి.ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్**



పాలకుర్తి జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని టి.పి.టి.ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇది విద్యారంగ తిరోగమన చర్య. ఇది విద్యారంగ సంక్షోభానికి దారితీస్తుంది. కావున వెంటనే ఈ ఉత్తర్వులను విరమించాలి. రాష్ట్రంలో ఉన్న 24వేల 146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాల అనుభవం ఉన్న సుమారు 2000 పైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి, ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడం వల్ల వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలో బోధన కుంటుపడుతుంది. ఫలితంగా విద్యా ప్రమాణాలు పడిపోతాయి. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన నిర్ణయం. కామన్ సర్వీస్ రూల్ సమస్య పరిష్కరించి, పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, డిప్యూటీ విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలి. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడం వల్ల, బోధన స్తంభించిపోతున్నది, వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



పాలకుర్తి జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో బిజెపి వ్యవస్థాపక సభ్యుడు డా. డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు,ఈ గంభీరమైన రోజున, మేము వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము.డాక్టర్ శ్యామా ప్రసాద్ మూఖర్జీ,ఆయన త్యాగాలు మరియు ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి.ఒకే దేశం – ఒకే రాజ్యాంగం" అనే ఆయన దార్శనికత భారతదేశ ఐక్యత మరియు సమగ్రతకు పునాది వేసిందిబిజెపి కుటుంబం తరపున వారి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పాలకుర్తి పట్టణ పబ్బా సంతోష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లాకావత్ రవి, బీజేవైఎం జిల్లా నాయకుడు పూజారి మహేష్, మచ్చ సునీల్, చేతన్ దేవసి తదితరులు పాల్గొన్నారు

# 48 గంటలలో దొంగతనం కేసును చేదించిన జనగామ పోలీసులు








**48 గంటలలో దొంగతనం కేసును చేదించిన జనగామ పోలీసులు**

**జిల్లాలో జరుగుతున్న దొంగతనాలకు చెక్ పెట్టిన పోలీసులు**

జనగామ టౌన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య, 48 గంటల్లో నేరస్తులను పట్టుకొని జనగామ జిల్లాలో జరుగుతున్న దొంగతనాలకు పోలీసులు చెక్ పెట్టారు. జనగామ మండల వెంకిర్యాల గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో ఎట్టకేలకు దొంగలను పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు ఐదుగురు వేరువేరు గ్రామాలకు చెందిన వారు. సామాను శివ అనే పాత నేరస్తుడితో స్నేహం చేసి, మిగతా నలుగురు కూడా శివ లాగానే దొంగతనం చేయాలని ఉద్దేశంతో 19 వ తేదీన రాత్రి దొంగతనం చేద్దామని మద్యం తాగి తిరుగుతుండగా, వెంకిర్యాల తూకుంబాయ్ లో తాళం వేసిన ఇంటిని చూసి తాళం పగులగొట్టి, ఇంటిలోపలికి వెళ్లి, ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టారు. అందులో ఉన్న బంగారు వస్తువులను దొంగలించారు. జనగామ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగ వెస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు రాజ మహేంద్ర నాయక్ సూచనల మేరకు, పండరి చేతన్ నితిన్, ఐపిస్ ఏసీపీ జనగామ ఇన్స్పెక్టర్ పి. దామోధర్ రెడ్డి, పర్యవేక్షణలో సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో సిఐ దామోదర్ రెడ్డి , ఎస్సై సిహెచ్ చెన్నకేశవులు తన సిబ్బందితో యశ్వంతపూర్ లో పెట్రోలింగ్ చేస్తుండగా నిందితులు మోటార్ సైకిల్ పై వస్తుండగా అనుమానాస్పదంగా కనబడడంతో ఎస్ఐ సిహెచ్ చెన్నకేశవులు తన సిబ్బందితో పట్టుకొని వారిని విచారించగా వారు చేసిన నేరము ఒప్పుకున్నారు. సామాను శివషొప్యారాల సంపత్ , ఒగ్గు మహేష్ , మాదాసు శివ , కో వ ు టి రాజశేఖర్ లను అరెస్ట్ చేసి వారి నుండి బంగారం , బైకులు, లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ ఇన్స్పెక్టర్ పి. దామోధర్ రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు కానిస్టేబుల్ కే.జితేందర్, బి. కరుణాకర్, ఎన్. సాగర్, జి. మహేందర్ , ఎండీ. సల్మాన్ లను సిపి అభినందించారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**టీజేయు జనగామ**

**జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్**

**టీజేయు ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల రాజేష్**

జనగామ టౌన్ జూన్ 23(సూర్య):- జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున స్థానిక బతుకమ్మ కుంటలో జనగామ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్నాక సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచు కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు దిగోజు సాంబయ్య ప్రచార కార్యదర్శిగా చిలువేరు మహేందర్ సహాయ కార్యదర్శులుగా సాతేలి రాజు ఎండి అప్రోచ్ కోశాధికారిగా చెల్లోజు నవీన్ చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమం హనుమంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థలాలు కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిని సానుకూలంగా స్పందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తున్నామని వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంస్థ న్యాయం కల్పిస్తూ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం లోని వావిలాల గ్రామానికి చెందిన పొన్నం అజయ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు.అనంతరం బియ్యం,కూరగాయలు,నిత్యావసరాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన మెడిద రాజేంద్రప్రసాద్ (సోల్జర్) కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్ పెండ్లి భాస్కర్ పిట్టల శ్రీనివాస్ మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా ఎన్నిక

### జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తాం....



జనగామ టౌన్ జూన్ 23(సూర్య):-జనగామ.బచ్చన్నపేట మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అడహక్ కమిటీ అధ్యక్షులుగా జంగిలి సాయిబాబాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్, జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు,జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం జగన్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోట్లాడే సంగం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు.అదేవిధంగా నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరూ ఐక్యంగా ఉండాలని,సమస్యల పరిష్కరానికి సమిష్టిగా పనిచేయాలని అన్నారు.ఈ అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోడూరి కార్తీక్ ,పులి రాజు, కోశాధికారిగా మినుకూరి లక్ష్మణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నీల పవన్, అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, ఇజ్జగిరి కరుణాకర్, కర్రె సంపత్, సిరిపాటిఅరుణ్ కుమార్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలి



**- దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక**

**- జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్**

మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్ అన్నారు.మరిపెడ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో దళిత జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలు పెట్టి సర్టిఫికెట్లు ఇచ్చి ఆర్థిక సహకారం అందించకుండా చేతుల్లో చేసిందని,దళిత బంధు విషయంలో దళిత జర్నలిస్టులను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.అంతేగాక సోషల్ మీడియా అభివృద్ధి చెందిన తర్వాత విలేకరులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని.తర్వాత కలిగిన వర్కింగ్ జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని కోరారు.

దళిత జర్నలిస్టు ఐక్యవేదిక

- మరిపెడ మండల కమిటీ ఎన్నిక...
- అధ్యక్షులుగా మెరుగు సంజీవ
- ప్రధాన కార్యదర్శిగా చింత వెంకన్న
- కోశాధికారిగా తప్పెట్ల సురేష్

దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మరిపెడ మండల నూతన కమిటీ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్,కో కన్వీనర్ జిన్నా లచ్చయ్య,అంబాల కుమారుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా వంకాయలపాటి తిరుమలరావు,నూతన అధ్యక్షులుగా మెరుగు సంజీవ,ప్రధాన కార్యదర్శిగా చింత వెంకన్న,కోశాధికారిగా తప్పెట్ల సురేష్, ఉపాధ్యక్షులుగా బి.సోమన్న, సహాయ కార్యదర్శిగా గంగుల వెంకటేష్,కార్యవర్గ సభ్యులుగా పోస్ట్ వెంకన్న తదితరులు ఉన్నారు.దళిత జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేయాలన్నారు. త్వరలో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగి పిల్లలు ప్రభుత్వ బడిలో చేరిక...





మహబూబాబాద్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)సంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కోలిశెట్టి సత్యనారాయణ బడి బాట కార్యక్రమం లో భాగంగ మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై ఊరూర, వాడవాడల ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో కళాజాత కార్యక్రమము నిర్వహించి ప్రజలను ప్రభుత్వ పాఠశాలలో అందించే మెరుగైన విద్యను అభ్యాసం చేయాలని చైతన్య పరుస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వ విద్యావిధానాలు, ఉపాధ్యాయుల పనితీరు పై పూర్తి విశ్వాసం తో తన కూతురు భవిష్య పటేల్ ను పాప బంగారు భవిష్యత్తు కోసం కంబాలపల్లి మండల ప్రాథమిక పాఠశాల లో నాల్గవ తరగతిలో చేర్పించారు. ఈ నేపథ్యం లో పాఠశాల అభివృద్ధి కోరకు రూ 20,000 వితరణ చేసి నోట్‌బుక్, పెన్నులు, పెన్సిలను అందించారు.ఈ కార్యక్రమములో డి ఈ ఓ రవీందర్రెడ్డి,డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, బిసి సంక్షేమ అధికారి నరసింహారావు, కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పూర్ణ చందర్,స్ఫూర్తి ఫౌండేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి కంబాలపల్లి ప్రాధమి ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు మైస శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి,రాధిక,సువర్ణ, శ్రీజ, కంబాలపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థల తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు రాణించి జాతీ య స్థాయిలో ఎదగాలి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య):క్రీడాకారులు రాణించి జాతీ య స్థాయిలో ఎదగాలని ఒలింపిక్ క్రీడల ద్వారా గౌరవం, శాంతి, ఐక్యత ప్రోత్సహించడం ఏర్పడుతాయని డి వై ఎస్ ఓ జ్యోతి అన్నారు.అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో ఒలంపిక్ రన్ నిర్వహించారు. కాగడాలు వెలిగించి జూనియర్ కాలేజీ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు ఒలంపిక్ రన్ నిర్వహించారు. బాస్కెట్ బాల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్, బాస్కెట్ బాల్ మహబూబాబాద్ జిల్లా అసోసియేషన్ మెంబర్ ప్రసాద్ బాస్కెట్ బాల్ కోచ్ కుమారస్వామి,తైక్వాండో కోచ్ లావుడ్య రాంబాబు,అట్లెటిక్ కోచ్ దాక్షి,,కరాటే మాస్టర్ అమీర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బడిబాట లో పాల్గొన్న గ్రామస్తులు...





మహబూబాబాద్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)బడిబాటలో భాగంగా పర్వతగిరి గ్రామంలో గ్రామస్తులు,యువకులు మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటి ప్రచారంలో ప్రైవేటు పాఠశాల బస్ ఎక్కిస్తున్న మునీందర్ కుమార్తె రిక్తిక 3వ తరగతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.ప్రైవేట్ బడికి పంపించవద్దని గ్రామస్తులు చల్ల వెంకన్న, అశోక్,నవీన్, సలీం, సాయి, మహేశ్, నారాయణ సింగ్,అబ్రహాం విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ పర్వతగిరి ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ఉపాధ్యాయులు రవి, గీత, రామాచారి, హరి , రాధిక గ్రామస్థులు మధు, సంపత్, నరేష్ , రాజు, రంజిత్, రామన్న, కిరణ్,వేణు, అనిల్ యాకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించుకోవాలి



**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తెలంగాణ క్రీడ సంబరాలు పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్**

జనగామ టౌన్, జూన్ 23, మేజర్ న్యూస్ సూర్య, మాదక ద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించు కోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారంసోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో తెలంగాణ క్రీడా సంబరాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు . వాలీబాల్ క్రీడలో గెలుపొందిన వారు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు పొందవచ్చునని ప్రకటించిన ఈ వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంట్రీ ఫీజుగా 500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. యువత చెడు మార్గాన్ని విడనాడి సన్మార్గంలో పయనించేందుకు సమాజంలో రాణించేందుకు క్రీడలను ఎక్కువగా ఉపయోగించు కోవాలన్నారు. మాదకద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించుకోవాలన్నారు. యువత భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు.

# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...






**బి.అజయ్ సారథి రెడ్డి**

మహబూబాబాద్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దాసరి వెంకట రాములు( ఫైర్ స్టేషన్ ) కాలనీ, సింగు నరసయ్య కాలనీల శాఖ మహాసభ సోమవారం అక్కినపల్లి శీను, గుగులోత్ వీరేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలకు రిజిస్ట్రేషన్ లేకున్నా పట్టాలు లేకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సర్టిఫికెట్లు కావాలని 67 గజాలలనే కట్టాలని అధికారులు కొర్రీలు పెట్టి మంజూరి అయిన ఇండ్లను లాగేసుకుంటున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులతో చర్చలు జరిపి పేద ప్రజలకు ముఖ్యంగా ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యేలా చూడాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు శివారు కాలనీల్లో మంజూరు చేసి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 58 జీవో కింద పట్టాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. పట్టాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కొర్రీలు లేకుండా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో శివారు కాలనీలలో పేద ప్రజలకు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ చొరవచూపి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారందరికీ రాజు యువ వికాసం,పెన్షన్లు,రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, ఎర్రోజు పద్మ, ఆలేటి మహేష్, అక్కినపల్లి శ్రీనివాస్, గుగులోత్ వీరేందర్, హట్యా నాయక్, దస్తగిరి, కేదాసు లావణ్య, చెక్కల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీకి తాత్కాలిక భవన పరిశీలన

### - స్త్రీ శక్తి భవనాన్ని పరిశీలించిన డీఎంహెచ్వో




మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలో త్వరలో రూ. 33కోట్లతో నూతనంగా నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రస్తుతమున్న పీహెచ్సీ భవనాన్ని కూలగొట్టనున్నారు. మండలంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయంగా మరో చోటికి పీహెచ్ సీని తరలించనున్నారు.అందులో భాగంగా సోమవారం జిల్లా డీఎంఅండ్ హెచ్ వో డాక్టర్ భూక్య రవి రాథోడ్ స్తానిక స్త్రీ శక్తి,ఎంజీఎన్ఆర్ఈజీఎస్ భవన సముదాయాన్ని,మరో వసతి గృహాన్ని పరిశీలించారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా వసతులు ఉన్న చోట ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆయన వెంట మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డా.గుగులోతు రవినాయక్ ఉన్నారు.

## విద్యతోనే సాధికారత సాధ్యం



డోర్నకల్ జూన్ 23:మేజర్ న్యూస్ (సూర్య)విద్య ద్వారా వచ్చిన విజ్ఞానంతో వ్యక్తి,సమాజం అభివృద్ధి సాధించవచ్చని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగావాణి తెలిపారు.డోర్నకల్ స్థానిక జెడ్పీస్కూల్లో జరిగిన సెమినార్ లో ఆమె ముఖ్యఅతిధి గా పాల్గొని మాట్టాడుతూ బాలికలు పిన్న వయస్సులోనే పెళ్లి చేసుకోవద్దని దానివల్ల ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ఐ ఉమ బాలికా రక్షణ కోసం వచ్చిన పోక్సోచట్టం గురించి తెలియజేసి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు,మాదక ద్రవ్యాల వినియోగం వాటిద్వారా సంభవించే పరిణామాలు వివారించారు.సీడబ్ల్యూసీ జిల్లా సభ్యులు డేవిడ్ ప్రధానోపాధ్యాయులు నరసింహా రావు సందేశమిచ్చారు. టీచర్లు అనిత, రవికుమార్ లు మొక్కలు నాటించగా అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అప్పిరెడ్డి, శంకర్,రాంనాయక్,బిచ్చా, శ్రీనివాస్,సమిత,దమయంతి, శేషుకుమారి, వసంతరాణి, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, సాహెబ్ అలీ, శంకరయ్య,సీతా రాములు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన తోటకూరి శ్రీనివాస్



పెద్దవంగర, జూన్ 23, (సూర్య న్యూస్) మండలంలోని అవుతా పురం గ్రామంలో చింత ముత్యా లు (40) అనారోగ్యంతో మర ణించగా, ఆమె పార్థివదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామ ర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ముత్యాలు కుటుంబ సభ్యులకు ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి




### - మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### - నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):జూలై5,6 తేదీల్లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆత్మకమిటీ చైర్మన్,పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు.మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కౌన్సిల్ సమావేశం లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయాలని,గ్రామాలలో పార్టీని విస్తరింప చేయడానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు.కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏకపక్షంగా కాల్చి చంపడాన్ని వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జులై 5న జరిగేమహా ప్రదర్శన బహిరంగ సభ లో పాల్గొంటారని,ప్రతినిధుల సభ 6వ తారీఖున జరుగుతుందన్నారు.ఈ సమావే శంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, ఐలయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ లు పంచరా ?





### - ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పేదలకు అన్యాయం

### - శిథిలావస్థకు చేరుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### - సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

### - అర్హులైన వారికి ఇండ్ల పంపిణీ చేపట్టాలని డిమాండ్

కమలాపూర్ జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య :- నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదేలు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నిర్మాణం అయి ఉన్న ఇండ్లలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. సిపిఐ నాయకులకు పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందే వంట వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రే బిక్షపతి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో దాదాపు 400 లకు పైగా ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్విరామంగా పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ నిర్మాణం పూర్తయి ఉన్న ఇండ్లను పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వాడకంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని అన్నారు. జల్సాలకు అడ్డాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అండర్ డ్రైనేజ్ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి వారం రోజుల సమయం ఇస్తున్నామని పంపిణీ చేయని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో అర్హులైన పేదలను గుర్తించి ఇండ్ల పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కు రాజు గౌడ్, మండల నాయకులు కొలుగూరి బాలరాజు, మహేందర్, బొజ్జం లక్ష్మి, జేరిపోతుల శిరీష,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.




బయ్యారం. మేజర్ న్యూస్ సూర్య.జూన్ 23.బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆదేశానుసారం మండలంలో గ్రామపంచాయతీలో నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలపై సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి నిలిచిపోయిందని పంచాయతీలకు నిధులు ఇవ్వడంలేదని,పారిశుద్ధ్యం పడకేసిందని,వీధి దీపాల నిర్వహణ సరిగాలేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని,భారాస హయాంలో ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ కూడా అందించలేని పరిస్థితి ఉందని,పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పెరిగిందని,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే బిల్లుల విడుదల మరింత కష్ట తరం అవుతుందని,మాజీ సర్పంచులు సైతం బిల్లులు రాక ఆందోళన చెందుతున్నారని,అనతి కాలంలో సమస్యలు పరిష్కరించపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిదెల వీరభద్రం,యరసంగి పాపయ్య,నీలారపు సంపత్,రచ్చ చంద్రమౌళి,పోతుగంటి గణేష్,కసనబోయిన సతీష్ యాదవ్, కీర్తి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కడుపు 'చల్ల'గా..

**- 3నెలల పాటు మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు**

**- రూ.8లక్షలు వెచ్చించి వేసవి మొత్తం నిర్వహణ**

**- దాహార్తి తీర్చిన ప్రముఖ వ్యాపార వేత్త మచ్చ శ్రీను**



మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):వాతరవరణంలో వస్తున్న మార్పులతో భూ తాపం పెరుగుతూ వస్తోంది.గతంలో కన్నా భిన్నం గత కొన్నేళ్లుగా వేసవిలో ఎండలతో పాటుగా ఉక్కపోత అధికమై మనిషి డీ హైడ్రేషన్ కు గురవుతున్నారు.వేసవి తాపం,ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం చాలా మంది ఇంటి వద్ద మజ్జిగ చల్ల తాగుతారు.అయితే ఈ వేసవిలో మరిపెడ మండల ప్రజలు హైవే మీదుగా ప్రయాణించే వాహనదారులకు వేసవి ఉపశమనం కల్పించేందుకు ప్రముఖ వ్యాపార వేత్త మచ్చ శ్రీనివాస్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం ఏకంగా మజ్జిక పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మూడు నెలల పాటు ప్రజలకు భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం కల్పించారు.

**ప్రతి రోజు రూ. 10వేల ఖర్చుతో..**

ఈ ప్రాంతం నుంచి జాతీయ అంతర్జాతీ స్తాయికి వ్యాపార వేత్తగా ఎదిగిన ఆయనకు ఇక్కడి ప్రజలపై మక్కువ, సేవా కార్యక్రమాల్లో సైతం ముందు వరుసలో నిలుచుంటారు.అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రతి రోజు రూ.10వేల ఖర్చుతో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.అది కూడా ప్రాస్టిక్ రహితంగా ఉండాలని పేపర్ గ్లాసులు మాత్రమే వినియోగించారు.సుమారు 3 నెలల పాటు రూ.8లక్షలు వెచ్చించి మజ్జిగ చలివేంద్రాన్ని కొనసాగించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవిలో ఈ మజ్జిగ కేంద్రంలో అన్ని వర్గాలకు,ప్రతి నిత్యం క్షేత్ర స్థాయిలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,హమాలీలు, రిక్షావాలాలు,వీధి వ్యాపారులతో పాటుగా రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ఎంతగానో దోహదపడిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మచ్చ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మరిపెడ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం



**- ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మాకుల కట్ట బ్యూటిఫికేషన్ పనులను ప్రారంభం**

**- మరిపెడ పట్టణానికి మాకులను తలమానికం చేస్తాం**

**- కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**- మాకుల చెరువు కట్ట బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభం**

మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):రానున్న రోజుల్లో మరిపెడ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని,ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మాకుల కట్ట బ్యూటిఫికేషన్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాకుల చెరువు కట్ట బ్యూటిఫికేషన్ పనులు టీయూఎఫ్ఐడీసి నిధులు రూ.1.50కోట్లతో ప్రారంభించి మాట్లాడారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అహర్నిషలు కృషి చేస్తున్నారని అందులో భాగంగానే నేడు మరిపెడ పట్టణానికి టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.10కోట్లు మంజూరు చేయించారన్నారు.ఎన్నో ఏళ్లుగా మాకుల దేవస్తానం, మాకుల చెరువు కట్ట, మాకుల తండాకు వెళ్లే రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవతో నేడు ఆ పనులకు మోక్షం లభించిందన్నారు. త్వరిత గతిన బ్యూటిఫికేషన్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మైనార్టీ నాయకుడు షేక్ అప్జల్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,మున్సిపల్ కమిషనర్ కే.నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, గుండగాని వెంకన్న,నరేష్, బోడ రమేష్,అమృ నాయక్, వీరోజి,సుమన్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో ప్రవేశాలకు రేపే చివరి తేదీ ...

కేసముద్రం,జూన్ 23 :ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డీగ్రీలో ప్రవేశించడానికి ఈ నెల 25 చివరి తేదీ అని కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయలతో కేసముద్రంలో డిగ్రీ కళాశాలను గత సంవత్సరం ప్రారంభించా మని, కోర్సులు బి.కాం, బి.ఏ, బి.ఎస్సీ,బి.జడ్సీ లలో సీట్లు అందుబాటు లో ఉన్నాయని, విద్యార్థులు కేసముద్రం కళాశాలకు దోస్త్ లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. వివరాలకు 7780701084, 7995911680 నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు తెలిపారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన నిష్కళంక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్





### -బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.

బయ్యారం,మేజర్. న్యూస్ సూర్య,జూన్ 23.దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు.370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని అని అన్నారు.తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు.సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ బయ్యారం బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి నామలపాడులో మొక్కలు నాటారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ.370 ఆర్టికల్ ను రద్దు కోసం కలలు కన్న ఒకే దేశం,ఒకే జెండా,ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని భారతదేశం ఆర్ధిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ.మోదీ నాయకత్వంలో భారత్ ఆర్ధిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది.దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నానని ఊకె రామ్మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో కురియాల చంద్రయ్య,జెర్రీ పోతుల శ్రీనివాస్,బానోత్ రమేష్,బొల్లి రామ్మూర్తి,తొట్టి గంగరాజు,మోకాళ్ళ విశ్వేశ్వరరావు,నద్దునూరి మంగమ్మ,వర్స లక్ష్మయ్య, బూతు అధ్యక్షులు ఊకే రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ ల పంపిణీ....




మహబూబాబాద్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య) తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా , స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ల ఆధ్వర్యంలో సోమవారం ప్రముఖ గాయకుడు (కీర్తిశేషులు)చక్రి జన్మ దినం సందర్భము గా మహబూబాబాద్ మండలం రెడ్యాల ప్రాథమికొన్నత పాఠశాల లో ఏకరూప టీ షర్ట్స్ , టై బెల్ట్ లు పంపిణీ చశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పాక రాజేశ్వరి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మినిమమ్ వెజెస్ అడ్వైజరి బోర్డు మాజీ చైర్మన్ సామ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లి, తండ్రులు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకము ఉంచి పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్, టై,బెల్ట్ లు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.ఉప్పలయ్య,స్ఫూర్తి ఎడ్యుకేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్,తెలంగాణ సాంస్కృతిక కళా బృందం అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సరిరాం, విజయ,రజిత,ఉమ,శివ, నవీన, ప్రత్యుస పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..



కేసముద్రం, జూన్ 23: భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష ఆధ్వర్యంలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ,వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నేడు భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగంగా ఉందంటే ముఖర్జీ బలిదానమే ప్రధాన కారణమన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది ముఖర్జీ అని కొని యాడారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల నరసింహరెడ్డి మాట్లా డుతూ.. స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడిగా జాతీయ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారని అన్నారు.న్యాయవాది, విద్యావేత్త అయిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విద్య, రాజకీయ రంగాలలో ఎంతగానో కృషి చేశారని అన్నారు.జమ్మూ కాశ్మీర్ భారత యూనియన్‌తో పూర్తిగా ఏకం కావడానికి ఆయన చేసిన కృషి మరువలేదని పొదిల నరసింహారెడ్డి పేర్కొన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాట స్ఫూర్తి తో నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో 0 ఆర్టికల్ 370 ని రద్దు చేసి ఆయనకు ఘననివాళి తెలిపారని అన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి కార్యక్రమ వందన సమర్పణ సందర్భముగా మాట్లాడుతూ..డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశానికి సేవ చేయడంలో చూపిన అంకితభావాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఆయన ఎటువంటి అధికార పదవులను కోరుకోకుండా జాతీయ సమస్యలను పరిష్కరించ డానికి చూపిన అచంచల మైన సంకల్ప శక్తిని గుర్తు చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశానికి ప్రాధాన్యత ఇస్తూ డాక్టర్ ముఖర్జీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందాలని బిజెపి కార్యకర్తలను బోగోజు నాగేశ్వర చారి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోనగిరి ఉపేందర్,గాంతి వెంకట్ రెడ్డి , నాయకులు మల్యాల రాములు , బచ్చు లక్ష్మీనారాయణ, జుజ్జురి వీరభద్రచారి, చంద్రకళ ,సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

### డా. శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి అర్పించిన బిజెపి నాయకులు



పెద్దవంగర, జూన్ 23 (సూర్య న్యూస్)భారతీయ జనతా పార్టీ దార్శనికుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి అన్నారు. సోమవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని, ఆ మహనీయుని యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, బిజెపి పార్టీని బలమైన శక్తిగా మార్చిన ఘనత శ్యాంప్రసాద్ ముఖర్జీకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సాయిని ఝాన్సీ, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్, నాయకులు వెంకన్న, సుధాకర్, హరీష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమంను విజయవంతం చేయండి... డి ఏ ఓ విజయనిర్మల



మహబూబాబాద్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా నేడు (24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర %శ్రీ%ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ (49) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు. ప్రత్యేక నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులను నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు, రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని అమే తెలిపారు. జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరారు.

## నవోదయలో సీటు సాధించిన ప్రగతి విద్యార్థి రిషి



పాలకుర్తి జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంతో 2024 25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతున్న ఈరవెన్ను గ్రామానికి చెందిన అనుముల రిషి తండ్రి కుమార్ నవోదయలో సెలెక్ట్ అయ్యాడని పాఠశాల ప్రిన్సిపల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. సోమవారం మామునూరు నవోదయ పాఠశాలలో నిర్వహించిన స్పాట్ లో అడ్మిషన్ పొందాడని తెలియజేశారు. నవోదయ సీటు పొందడం పట్ల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యా యులు ,వారి తల్లిదండ్రులు, విద్యార్థి రిషి ని అభినందించారు.

## సోమేశ్వర ఆలయం లో జనగామ జిల్లా ఆరవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రత్యేక పూజలు



పాలకుర్తి జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి ఆలయం లో జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్-అనుజ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి తీర్ద ప్రసాదం లు అర్చకులు అందజేశారు. ఆయన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి విద్యాసాగర్, జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,మహిళా విభాగం అధ్యక్షురాలు మాధంశెట్టి వరుదిని, వాసవి సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్ రిజియన్ చైర్మన్ పడకంటి రవీందర్ తదితరులు ఉన్నారు.

# సచివాలయం ఎదుట ఆందోళనకు దిగిన నారాయణపురం బాధిత రైతులు...



### ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరిన బాధిత రైతులు...

### 1000 ఎకరాల్లో 600 మంది రైతులు ఆగమయ్యారని ఆవేదన...

### అసెంబ్లీలో మంత్రి పొంగులేటి చెప్పినా అధికారులు పట్టించు కోవడంలేదని ఆరోపణ..

కేసముద్రం, జూన్ 23: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ గ్రామంలో చేసిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం తమకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ సచివాలయం ఎదుట ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దిగారు. మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం నారాయణ పురం రెవెన్యూ గ్రామపరిధిలోని బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం...తమ గ్రామంలో 60 ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న పట్టా భూములను 2017లో ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో 1827 ఎకరాల భూమిని అటవీ భూములుగా పేర్కొంటూ తమ పట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబరు ప్రకారం నారాయణపురంగ్రామంలోని భూములను 2021, ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేలిందని, అప్పటి ముఖ్యమంత్రికేసీఆర్ ఆదేశాలతో జూన్, 2021లో ఎంజాయిమెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగుభూమిగా తేల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని తెలిపారు. 2022లో ధరణిలో రైతు పేరు 'అడవి', తండ్రి పేరు 'అడవి' అని నమోదు చేశారని,దీంతో సచివాలయ ముట్టడితో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో జీవో నెంబరు 94ను జారీ చేసి రైతు పేరు, తండ్రి పేరు అడవి'ని తొలగించారని తెలిపారు. భూభారతి చట్టం అమలు సందర్భంగా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నారాయ ణపురం గ్రామ సమస్యను ప్రస్తావించారని,ఈ మేరకు ఆరు నెలల క్రితం రెవెన్యూ, సర్వేఅధికారులు బృందాలుగా గ్రామంలో తిరిగి క్షేత్రస్థాయిలో ప్రతీ రైతు వివరాలను నమోదు చేశారని,మిగిలిన 1000 ఎకరాల్లో 600 మంది రైతుల భూములను ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ సీసీఎస్ఏ,జిల్లా కలెక్టర్ పట్టాదారు పాసుపుస్తకా లు జారీ చేయడంలేదని ఆరోపించారు. దీనివల్ల 2017 నుంచి ఎనిమిదేళ్లు గా గ్రామంలోని 600 మంది రైతులు పంట రుణాలు,రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా తదితర ప్రభుత్వ పథకాలు అందకుండా రూ. 15కోట్ల విలువైనపథకాలను నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ చూపి ఎంజాయ్ మెంట్ సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన నిష్కళంక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్



### -బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 23.దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని అని అన్నారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్దంతి ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ బయ్యారం బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి నామలపాడులో మొక్కలు నాటారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్దాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. 370 ఆర్టికల్ ను రద్దు కోసం కలలు కన్న ఒకే దేశం,ఒకే జెండా,ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నానని ఊకె రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కురియాల చంద్రయ్య,జెర్రీ పోతుల శ్రీనివాస్,బానోత్ రమేష్,బొల్లి రామ్మూర్తి,తొట్టి గంగరాజు,మోకాళ్ళ విశ్వేశ్వరరావు,నద్దునూరి మంగమ్మ,వర్స లక్ష్మయ్య, బూతు అధ్యక్షులు ఊకే రమణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శ



## 13 గ్రామాలలో పర్యటించి 25 బాధిత కుటుంబాలకు పరామర్శ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి వారిని ఓదార్చారు. ఒక సోమవారం రోజే 13 గ్రామాలు పర్యటించి 25 బాధిత కుటుంబాలను పరామర్శించన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి ఎండి కాసీమ్ కొత్త జలంధర్ రెడ్డి గోపాల్ దాస్ మల్లేష్ కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న మాచర్ల బాబు దుబ్బాక రత్నాకర్ రెడ్డి కత్తుల విజయ్ కుమార్ కారుపోతుల బిక్షపతి గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు గేమా నాయక్ చింత యాదగిరి బాషిపాక అబ్బయ్య గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం వంగ అర్జున్ కోతి ప్రవీణ్ రాజు మేడ విద్యాసాగర్ సులుగూరి మహేష్ తాళ్లపల్లి మహేష్ భాషిపాక యాదగిరి బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ మేడ దయాకర్ వడ్లకొండ వినయ్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపు



సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య

దేవరుప్పుల జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభ జూలై 4వ తేదీన కడవెండి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ హాజరుకానున్నారని, సోమవారం వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలంలోని సబ్బండ వర్గాలు రాజకీయాలకు అతీతంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొప్పరి సోమయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బిల్లా తిరుపతి రెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు, బెజగం ఎల్లయ్య సీనియర్ నాయకులు భాషిపాక సోమన్న ఎడ్ల సోమనారాయణ రుద్రోజు ఉప్పులయ్య మామిడాల ప్రశాంత్ పెద్ది భాస్కర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

భీమదేవరపల్లి, జూన్ 23(మేజర్ న్యూస్ సూర్య):పేకాట ఆడుతున్న ఐదుగురిని ముల్కనూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు.. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేయగా మల్లారం గ్రామానికి చెందిన ఐదుగురు పట్టుబడ్డారు. ఈ మేరకు ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.5250 నగదు, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అరెస్టు అయినవారిలో మల్లారం గ్రామానికి చెందిన గూడెల్లి తిరుమల్ రెడ్డి, కలపర్తి రవీందర్, చిర్ర హనుమారెడ్డి, గోపగాని సదానందం, భగవాన్ రెడ్డి ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరం

భీమదేవరపల్లి, జూన్ 23(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండలం లోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయం, గట్లనర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డా. రుబీనా, డా. రాజశేఖర్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా, నోటి ఆరోగ్యం, రక్తహీనత వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం, వ్యాయామం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఇందులో ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా, ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి





భీమదేవరపల్లి, జూన్ 23(మేజర్ న్యూస్ సూర్య):బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎల్కతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ (60) స్థానికంగా ఆర్.ఎం.పి, ఓ దిన పత్రికలో విలేఖరిగా పనిచేస్తున్నాడు. ఆదివారం హుస్నాబాద్ లోని ఓ ఫంక్షన్ కు వెళ్లి రాత్రి తిరిగి వచ్చే క్రమంలో గట్లనర్సింగాపూర్ సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్ట్ లో పడగా తలకి తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని సీఐ రమేష్, ఎస్ఐ సాయిబాబు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి నేడు రైతులతో ముఖాముఖి.. రైతులు చర్చలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.. మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న...



కేసముద్రం, జూన్ 23: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేడు రైతులతో ముఖాముఖి చర్చించనున్నారని, రైతు సోదరులు అధిక సంఖ్యలో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న కోరారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ..మండలంలోని కేసముద్రం, పెనుగొండ,ఉప్పరపల్లి రైతు వేదికల యందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ల ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వానాకాలం 2025-26 సీజన్ గాను,రైతు భరోసా పథకం ద్వారా పూర్తి స్థాయిలో, తక్కువ సమయంలో వానాకాలం సీజన్ కు ముందే,రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులతో ముఖాముఖి ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మండలం లోని మూడు రైతు వేదికల ద్వారా మండలంలోని అన్ని గ్రామాల, రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, నేడు అనగా 24.06.2025 మంగళవారం సాయంత్రం 5.00 గంటల నుంచి 7.00 వరకు ముఖ్యమంత్రి తో ముఖాముఖి చర్చలో రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించాలని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న రైతులను కోరారు.

## వివాహిత అదృశ్యం



భీమదేవరపల్లి, జూన్ 23(మేజర్ న్యూస్ సూర్య):వివాహిత అదృశ్యమైన సంఘటన మండలంలోని ముత్తారం గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మోకిడి వరుణ్ కుమార్ కు భార్య శ్రావణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజుల నుంచి భార్యాభర్తలిద్దరి మధ్య మనస్పర్థల కారణంగా గొడవలు జరిగేవి. కాగా ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరికి చెప్పకుండా శ్రావణి బయటకు వెళ్లిపోయింది. ఇట్టి విషయం తెలుసుకున్న శ్రావణి తండ్రి గారంపల్లి చందర్ రావు ముల్కనూర్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.